నమస్తే తెలంగాణ
నిపుణ II
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీ పరీక్షల ప్రత్యేకం
సోమవారం 26-2-2024

ఎల్లోరాలోని కైలాసనాథ దేవాలయం ఏ రాష్ట్రకూట రాజు నిర్మించాడు?
మొదటి కృష్ణుడు

ఒడిశాలో పేరుగాంచిన లింగరాజు ఆలయం ఎక్కడ ఉంది?
భువనేశ్వర్

రాష్ట్రకూటులు స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించడానికంటే ముందు ఏ పాలకుల వద్ద సామంతులుగా పనిచేశారు?
బాదామి చాళుక్యులు

# దక్షిణ చిరపుంజిగా ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?




## శీతోష్ణస్థితి

**1. కింది వాటిని జతపరచండి?**

| జాబితా -1 | జాబితా-2 |
|---|---|
| 1) ఐసోహెల్ | ఎ) సమాన సూర్యరశ్మి |
| 2) ఐసోహైట్ | బి) సమాన వర్షపాతం |
| 3) ఐసోనెఫ్ | సి) సమాన మేఘావృతం |
| 4) ఐసోనిఫ్ | డి) సమాన హిమపాతం |

ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
బి) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
సి) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
డి) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి

**2. కింది వాటిలో సరైనవాటిని గుర్తించండి?**
1) ప్రపంచ వాతావరణ సంస్థను జెనీవాలో 1950లో ఏర్పాటు చేశారు
2) భారత వాతావరణ సంస్థను మొదట 1857లో కలకత్తాలో స్థాపించారు
3) ప్రస్తుత భారతదేశ వాతావరణ సంస్థ ప్రధాన కార్యాలయం పుణెలో ఉంది
ఎ) 1 సరైంది, 2, 3 సరైనవి కాదు
బి) 1, 2 సరైనవి, 3 సరైనది కాదు
సి) 1 సరైనది కాదు, 2, 3 సరైనవి
డి) 1, 2, 3 సరైనవి

**3. కింది ప్రవచనాలను చదివి, సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ప్రపంచ అటవీ దినోత్సవం-మార్చి 21
2) ప్రపంచ నీటి దినోత్సవం- మార్చి -22
3) ప్రపంచ వాతావరణ దినోత్సవం- మార్చి -23
4) ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం- మార్చి -24
ఎ) 1, 2, 3 సరైనవి, 4 సరైనది కాదు
బి) 1, 2, సరైనవి కాదు 3, 4 సరైనవి
సి) 1, 2, 3, 4 సరైనవి కాదు
డి) 1, 2, 3, 4 సరైనవి

**4. ప్రతిపాదన (ఎం) కర్కటరేఖ భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేస్తుంది.**
**కారణం(ఎన్):** భారతదేశ మధ్యగా వెళ్లి భారత్‌ను 2 భాగాలుగా విభజించి, ఉత్తర భారత్‌లో ఉష్ణ అయన రేఖా శీతోష్ణస్థితిని, దక్షిణ భారత్‌లో అయనరేఖా శీతోష్ణస్థితి ఏర్పడటానికి కర్కటరేఖ కారణమవుతుంది?
ఎ) (ఎం), (ఎన్)రెండు సరైనవే, (ఎన్) అనేది (ఎం) కి సరైన వివరణ కాదు
బి) (ఎం), (ఎన్)రెండు సరైనవి, (ఎన్) అనేది (ఎం) కి సరైన వివరణ
సి) (ఎం) సరైనది, (ఎన్) సరైనది కాదు
డి) (ఎం) సరైనది కాదు, (ఎన్) సరైనది

**5. ప్రవచనం:(ఎం) థారన్‌థ్వైట్ జల సంతులన భావన ఆధారంగా శీతోష్ణస్థితులను వర్గీకరించారు.**
**కారణం(ఎన్) నేటి మిగులు జలాల ఆధారంగా శీతోష్ణస్థితి వర్గీకరణనే 'జల సంతులన భావన' కు అర్థం.**
ఎ) (ఎం), (ఎన్) రెండు సరైనవే
బి) (ఎం) సరైనది, (ఎన్) సరైనది కాదు
సి) (ఎం), (ఎన్) రెండు సరైనవి కాదు
డి) (ఎం) సరైనది కాదు, (ఎన్) సరైనది

**6. ప్రవచనం:(ఎం) శీతోష్ణస్థితి వాతావరణ స్థితికి తారతమ్యత ఉంది.**
**కారణం(ఎన్): దీర్ఘకాలిక వాతావరణ మార్పులను శీతోష్ణస్థితి అని, స్వల్పకాలిక వాతావరణ మార్పులను వాతావరణ స్థితి అని పిలుస్తారు.**
ఎ) (ఎం) తప్పు (ఎన్) ఒప్పు
బి) (ఎం) సరైనదే కాని (ఎన్) తప్పు
సి) (ఎం), (ఎన్) రెండూ సరైనవే, (ఎన్) అనేది (ఎం) కి సరైన వివరణ
డి) (ఎం), (ఎన్) రెండూ సరైనవే, (ఎన్) అనేది (ఎం) కి సరైన వివరణ కాదు

**7. కింది వాక్యాలను చదవండి?**
**ప్రతిపాదన(ఎం):** నీటి కొరత గల ప్రాంతాల శీతోష్ణస్థితి ఆర్ద్ర శీతోష్ణస్థితి
**కారణం(ఎన్):** నీటి కొరత గల ప్రాంతాల శీతోష్ణస్థితి శుష్క శీతోష్ణస్థితి.
ఎ) (ఎం), (ఎన్) ఒప్పు
బి) (ఎం), (ఎన్) తప్పు
సి) (ఎం) ఒప్పు (ఎన్) తప్పు
డి) (ఎం) తప్పు, (ఎన్) ఒప్పు

**8. ప్రతిపాదన(ఎం): సముద్ర తీరం ఆధారంగా శీతోష్ణస్థితి 2 భాగాలుగా చేశారు**
**కారణం(ఎన్): సముద్రానికి దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ఖండాంతర్గత శీతోష్ణస్థితి, సముద్రానికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి కలదు.**
ఎ) (ఎం), (ఎన్) రెండూ సరైనవి, (ఎన్) అనేది (ఎం) కి సరైన వివరణ
బి) (ఎం), (ఎన్) రెండూ తప్పు, (ఎన్) అనేది (ఎం) కి సరైన వివరణ కాదు
సి) (ఎం) ఒప్పు (ఎన్) తప్పు, (ఎన్) అనేది (ఎం) కి సరైన వివరణ
డి) (ఎం) ఒప్పు (ఎన్) తప్పు, (ఎన్) అనేది (ఎం) కి సరైన వివరణ కాదు

**9. కింది వాక్యాలు చదవండి?**
1) 1950లో ప్రపంచ వాతావరణ దినోత్సవ నినాదం: వాతావరణ స్థితి – శీతోష్ణస్థితి – నీరు
2) 2021లో ప్రపంచ వాతావరణ దినోత్సవ నినాదం: సముద్రం – మన శీతోష్ణస్థితి – వాతావరణ స్థితి
3) 2022లో ప్రపంచ వాతావరణ దినోత్సవ నినాదం: ముందస్తు హెచ్చరిక, ముందస్తు చర్య
**పైవాటిలో సరైనవి ఏవి?**
ఎ) 1 ఒప్పు, 2, 3 తప్పు
బి) 1, 2 ఒప్పు, 3 తప్పు
సి) 1, 2, 3 ఒప్పు
డి) 1, 2, 3 తప్పు

**10. కింది వివరణలను చదవండి**
1) శీతోష్ణస్థితి అధ్యయనాన్ని క్లైమటాలజీ అంటారు
2) క్లైమటాలజీ అనేది క్లైమా అనే లాటిన్ భాషా పదం నుంచి ఉద్భవించింది
3) క్లైమా అంటే సూర్యకిరణాలు వంగి ప్రసరించడం అని అర్థం
4) వాతావరణ అధ్యయనాన్ని మెటీరియాలజీ అని పిలుస్తారు
ఎ) 1, 2 ఒప్పు, 3, 4 తప్పు
బి) 1, 4 ఒప్పు, 2,3 తప్పు
సి) 1, 2, 3 ఒప్పు, 3 తప్పు
డి) 1, 3, 4 ఒప్పు, 2 తప్పు

**11. జతపరచండి?**

| | |
|---|---|
| 1) భారత్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రత ప్రాంతం | ఎ) జై సల్మీర్ |
| 2) ప్రపంచంలో కనిష్ఠ వర్షపాత ప్రాంతం | బి) అటకామా ఎడారి |
| 3) భారత్‌లో కనిష్ఠ వర్షపాత ప్రాంతం | సి) సహారా ఎడారి |
| 4) ప్రపంచంలో కనిష్ఠ వర్షపాత ప్రాంతం | డి) లేహ్ |
| | ఇ) చురు |
| | ఎఫ్) జొవోస్టాక్ |

ఎ) 1-ఎ, 2-బి, 3-ఇ, 4-ఎఫ్
బి) 1-ఎ, 2-సి, 3-ఎఫ్, 4-ఇ
సి) 1-ఇ, 2-ఎఫ్, 3-డి, 4-బి
డి) 1-ఇ, 2-డి, 3-ఎఫ్, 4-బి

**12. కింది వాటిలో సరికానిది?**
ఎ) 20 డిగ్రీల ఉత్తర అక్షాంశాల నుంచి 20 డిగ్రీల దక్షిణ అక్షాంశాల మధ్య రుతుపవనాలు ఏర్పడతాయి
బి) మే 20న రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల్లో ఉంటాయి
సి) కొరియాలెస్ బలాల ప్రభావంతో భారత్‌లో మొదట రుతుపవనాలు మలబార్ తీరంలో ప్రవేశిస్తాయి
డి) భారత్‌లో అత్యధిక వర్షపాతానికి తిరోగామి రుతుపవనాలు కారణం

**13. కింది ప్రాంతాలను భారత్‌లో ఉష్ణోగ్రత పరిమాణాన్ని బట్టి అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ) చురు, పిత్రాని, జైసల్మీర్, మాధపూర్
బి) చురు, పిత్రాని, మాధపూర్, జైసల్మీర్,
సి) పిత్రాని, చురు, జైసల్మీర్, మాధపూర్
డి) జైసల్మీర్, మాధపూర్, పిత్రాని, చురు

**14. జతపరచండి?**

| సంస్కృత రుతువులు | ఆంగ్ల మాసాలు |
|---|---|
| 1) వసంతకాలం | ఎ) జూలై నుంచి ఆగస్టు |
| 2) వర్షాకాలం | బి) జనవరి నుంచి ఫిబ్రవరి |
| 3) హేమంత కాలం | సి) మార్చి నుంచి ఏప్రిల్ |
| 4) శిశిర కాలం | డి) నవంబర్ నుంచి డిసెంబర్ |

ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
బి) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
సి) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
డి) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

**15. కింది వాటిని జతపరచండి?**

| | |
|---|---|
| 1) తిరోగమన రుతుపవన కాలం | ఎ) డిసెంబర్ మధ్య నుంచి ఫిబ్రవరి |
| 2) శీతాకాలం | బి) మార్చి నుంచి మే |
| 3) పురోగామి రుతుపవనకాలం | సి) జూన్ నుంచి సెప్టెంబర్ |
| 4) వేసవి కాలం | డి) అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య |

ఎ) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
బి) 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
సి) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి
డి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**16. ప్రతిపాదన (ఎం): భారత్‌లో వేసవిలో దక్షిణం నుంచి ఉత్తరానికి వెళ్లే కొద్దీ ఉష్ణోగ్రత పెరుగుతుంది**
**కారణం(ఎన్):** దక్షిణ భారతదేశం సన్నగా ఉండి సముద్రంలో చుట్టబడి ఉంది. సముద్ర ప్రభావ శీతోష్ణస్థితి వల్ల దక్షిణ భారతదేశంలో వేసవిలో ఉత్తర భారతదేశం కంటే ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి.
ఎ) (ఎం), (ఎన్) రెండూ సరికాదు, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ కాదు
బి) (ఎం), (ఎన్) రెండూ సరైనవి, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ
సి) (ఎం) సరైంది, (ఎన్) సరికాదు
డి) (ఎం) తప్పు, (ఎన్) ఒప్పు

**17. ప్రవచనం (ఎం): చురు, జైసల్మీర్, పిలాని, మాధపూర్ భారత్‌లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతాలు**
**ప్రవచనం(ఎన్):** చురు, పిలాని, మాధపూర్, జైసల్మీర్ ప్రాంతాలు రాజస్థాన్‌లోని శుష్క ప్రాంతమైన థార్ ఎడారిలో ఉన్నాయి
ఎ) (ఎం), (ఎన్) రెండూ సరికాదు, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ కాదు
బి) (ఎం) సరైనది, (ఎన్) తప్పు, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ
సి) (ఎం), (ఎన్) రెండూ సరైనవి, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ
డి) (ఎం), (ఎన్) రెండూ సరైనవి, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ కాదు

**18. జతపరచండి?**

| ప్రాంతాలు | వేసవి జల్లులు |
|---|---|
| 1) ఉత్తరప్రదేశ్ | ఎ) చెర్రీ బ్లోసమ్స్ |
| 2) పశ్చిమ బంగా | బి) నార్వెస్టర్స్ |
| 3) అసోం | సి) అంధీస్ |
| 4) కర్ణాటక | డి) కాలా బైశాఖి |

ఎ) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
బి) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
సి) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
డి) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**19. ప్రవచనం (ఎం): రుతుపవనాలు ఎక్కువ భాగం పాలఘాట్ కనుమ నుంచి భారత్‌లో ప్రవేశిస్తాయి.**
**కారణం(ఎన్):** పాల్‌ఘాట్ కనుమ అనేది హిందూ మహాసముద్రానికి దగ్గరగా ఉన్నది.
ఎ) (ఎం), (ఎన్) రెండూ సరికాదు, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ కాదు
బి) (ఎం) సరైనది, (ఎన్) తప్పు,
సి) (ఎం) తప్పు కాని (ఎన్) సరైనది
డి) (ఎం), (ఎన్) రెండూ సరైనవి, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ

**20. ప్రతిపాదన (ఎం) అగుంబే ప్రాంతాన్ని దక్షిణ చిరపుంజిగా పిలుస్తారు.**
**కారణం(ఎన్):** అగుంబే అనేది అత్యధిక వర్షపాతం పడే పశ్చిమ కనుమల్లోని కర్ణాటకలో షిమోగా జిల్లాలో 769 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.
ఎ) (ఎం), (ఎన్) రెండూ సరైనవి (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ కాదు
బి) (ఎం) సరైనదే కాని (ఎన్) తప్పు
సి) (ఎం) తప్పు కాని (ఎన్) సరైనది
డి) (ఎం), (ఎన్) రెండూ సరైనవి, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ

**21. కింది వాటిలో సరికానిది?**
ఎ) భారత్‌లో జూలై నెలలో వర్షాలు ఎక్కువగా ఉంటాయి
బి) భారత్‌లో 1 రోజులో అత్యధిక వర్షపాతం నమోదైన దీవులు అండమాన్ దీవులు
సి) భారత్‌లో అత్యధిక వర్షపాతం తిరోగమన రుతుపవనాల వల్ల నమోదవుతుంది
డి) భారత్‌లో నైరుతి రుతుపవనాల వల్ల 180 శాతం వర్షపాతం నమోదవుతుంది.

**22. ప్రతిపాదన (ఎం): థారన్‌థ్వైట్ జల సంతులన భావనను ప్రతిపాదించాడు**
**కారణం(ఎన్):** మిగులు జలాల ఆధారంగా జల సంతులన భావనను ప్రతిపాదించాడు
ఎ) (ఎం) సరైంది కానీ (ఎన్) తప్పు
బి) (ఎం) తప్పు కానీ (ఎన్) సరైంది
సి) (ఎం), (ఎన్) రెండూ సరైనవి, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ
డి) (ఎం), (ఎన్) రెండూ సరైనవి కాదు, (ఎన్) అనేది (ఎం)కి సరైన వివరణ కాదు

**23. కింది ప్రవచనాలను చదవండి?**
1) కొపెన్ జర్మనీ దేశస్థుడు
2) థారన్‌థ్వైట్ అమెరికా దేశస్థుడు
3) నీటి కొరత ఆధారంగా కొపెన్ శీతోష్ణస్థితిని వర్గీకరణ చేశాడు
4) నీటి మిగులు, కొరత ఆధారంగా శీతోష్ణస్థితి వర్గీకరణ జరిగింది.
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3
సి) 2, 3, 4 డి) 1, 3, 4

**24. జతపరచండి?**

| | |
|---|---|
| 1) గ్రీన్ కలర్ | ఎ) రోడ్డు, రైల్వే, విద్యుత్ సప్లయ్ నిలుపుదల |
| 2) ఎల్లో కలర్ | బి) వరదలు,సునామీలు, భూకంపాలు |
| 3) ఆరెంజ్ కలర్ | సి) సూచనలు, సలహాలుండవు |
| 4) రెడ్ కలర్ | డి) రోజువారీ కార్యక్రమాలకు ఆటంకం |

ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
బి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
సి) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
డి) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**25. కింది వాటిని జతపరచండి?**

| | |
|---|---|
| 1) నత్రజని | ఎ) 78 శాతం |
| 2) ప్రాణవాయువు | బి) 21 శాతం |
| 3) బొగ్గుపులుసు వాయువు | (సి) 0.03 శాతం |
| 4) నీటి ఆవిరి | డి) 0.4 శాతం |

ఎ) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
బి) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
డి) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-ఎ | 2-డి | 3-డి | 4-బి |
| 5-ఎ | 6-సి | 7-బి | 8-డి |
| 9-సి | 10-డి | 11-సి | 12-డి |
| 13-బి | 14-బి | 15-సి | 16-బి |
| 17-సి | 18-డి | 19-డి | 20-సి |
| 21-డి | 22-బి | 23-బి | 24-డి |
| 25-సి | | | |

**మస్తాన్ ఖాన్**
విషయ నిపుణులు,
ఏకేఆర్ స్టడీసర్కిల్,
వికారాబాద్.